
# విశాల భారతి
తెలుగు దిన పత్రిక
epaper:vishalabharati.com
మంగళవారం, హైదరాబాద్ 15.07.2025 | 24 క్యారెట్లు 9,901.00 | కిలో వెండి 1,21,100 | 31 °C | సంపుటి:3 | సంచిక:197
www.vishalabharati.com


తెలంగాణ హైకోర్టు సీజేగా

## జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్






**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు.

- కొలిజియం సిఫార్సు మేరకు రాష్ట్రపతి ఆమోదం
- త్రిపుర హైకోర్టు నుంచి తెలంగాణకు బదిలీ
- భారత న్యాయ వ్యవస్థలో కీలక మార్పులు
- ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ

3 లో



- తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు
- రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు
- ఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని అన్నారు
- రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవమని తెలిపారు
- నల్లగొండ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు
- బీఆర్ఎస్ హయాంలో బియ్యం కోళ్ల ఫాంలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని మంత్రి ఉత్తమ్ అన్నారు

2 లో

# రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం!

### బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. – విశాలభారతి, స్టేట్ బ్యూరో




## ఇందిరమ్మ ఇళ్ల పట్టా అందుకొని డ్యాన్స్ చేసిన బామ్మ

- ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ప్రభాతం విడితల వారీగా పంపిణీ చేస్తోంది
- ఖమ్మం జిల్లాలోని చింతకాని మండల కేంద్రంలో మల్లు భట్టి విక్రమార్క పట్టాల పంపిణీ చేశారు
- పట్టా లభించిన ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైంది ఓ వృద్ధురాలు
- సభా వేదికపైనే సంతోషంతో డ్యాన్స్ చేసింది
- రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా నిలువ నీడ లేకుండా ఉండకూడదని ఉప ముఖ్యమంత్రి అన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా.. లబ్ధిదారులకు విడతల వారీగా ఇంటి పట్టాలను పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో.. సోమవారం ఖమ్మం జిల్లాలోని చింతకాని మండల కేంద్రంలో ఉపముఖ్యమంత్రి

మిగతా 2 లో




## బీఆర్ఎస్ మౌనరాగం..?

- తెలుగు జాతికే అవమానంగా మారుతున్నాయి
- అనుచరగణాన్ని ఉత్సాహపరచడాని దిగజారి ప్రవరిస్తున్నారు
- మహిళా నేతలను నీచమైన వ్యాఖ్యలతో కిందకు లాగుతున్నారు
- ఇక ఇప్పుడు ఈ జాఢ్యం తెలంగాణ రాజకీయాలను తాకింది
- తీన్మార్ మల్లన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు
- కవిత అనుచరులకు బీపీలొచ్చి తీన్మార్ ఆఫీస్ మీద దాడికి యత్నించారు
- బీఆర్ఎస్ సోషల్ మీడియా కానీ కవిత కు మద్దతు తెలపలేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలుగు రాష్ట్ర రాజకీయాలు నానాటికి ఒక్కో మెట్టు కిందకు దిగుతూ తెలుగు జాతికే అవమానంగా మారుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలలో కొంతమంది రాజకీయ ముసుగు వేసుకున్న నాయకులు ఆ ముసుగులో తన అనుచరగణాన్ని ఉత్సాహపరచడానికో, వారిలో ఉత్తేజం నింపడానికో దిగజారి ప్రవరిస్తున్నారు. ఇందుకు రాజకీయాలతో సంబంధం లేని మహిళలను రాజకీయ వేదికలెక్కిస్తున్నారు, రాజకీయాలలో మహిళా నేతలుగా ఎదిగిన నాయకురాళ్లను నీచమైన

... మిగతా 2 లో

కంచం-మంచం అంటే ఏంటో నీ అయ్యని అడుగు:

## మల్లన్న

- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ మరింత రెచ్చిపోయారు
- మరోసారి కవితపై తిట్ల దండకం అందుకున్నారు
- గతంలో కేసీఆర్ రాసిన ఓ సామెతల పుస్తకంలో ఇదే డైలాగ్ ఉందన్నారు
- డైలాగ్‌పైనా మరింత చిచ్చు రాజేశారు
- బీసీల క్రెడిబిలిటీ కోసం మల్లన్న ఆరాటం, కవిత పోరాటం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సిగ్గుందా.. శరం ఉందా.. లజ్జ ఉందా.. కంచం-మంచం అంటే ఏంటో నీ అయ్యని అడుగు.. ఆయన రాసిండు.. మీ అయ్యని చెప్పు తీసుకొని కొట్టు.. అపుడు మీ నాయన కూడా ఒకటేస్తడు.. హౌల పోరీ.. అది తెలంగాణ భాష అని చెప్తడు.. ఏడ పన్నవ్ తల్లీ

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
15.07.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com


## బీసీ మహాధర్నా విజయవంతం చేయాలి



**చౌటుప్పల్, విశాలభారతి:**
హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర జరిగే మహాధర్నా బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను బిసి అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు తాజా మాజీ బీసీ ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు సింగల్ విండో డైరెక్ట్ సర్పంచులు ఎంపీటీసీలో జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు జిల్లా పరిషత్ చైర్మన్లు ఎమ్మెల్యేలు ఎంపీలు విజయవంతం చేయాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదు అని ఆయన అన్నారు. బీసీలను మోసం చేయడానికి ఇది మరో ఎత్తుగడ మాత్రమే. పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడమొక్కటే పరిష్కారం అని ఆయన అన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నాగయ్య, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,చిన్నం బాలరాజు కురుమ, సిద్ధగొని శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం!



అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.

రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు.

18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు.

సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు.

**నల్లగొండ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర సంక్షేమ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని అన్నారు. పదేళ్ల నిరీక్షణకు ముగింపు పలికే కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

రీబ్ హటావో అని నినాదించిన ఇందిరాగాంధీ పేదల పక్షంగా నిలిచారన్నారు. సోనియాగాంధీ నాలుగు కోట్ల మందికి భవిష్యత్తు ఇచ్చేందుకు తెలంగాణను ఆవిర్భవింపజేసిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కలను రూపాంతరం చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయితే, నేడు గౌరవంగా 5 లక్షలతో ప్రభుత్వం ఇండ్లు కట్టిస్తోందని, గత ప్రభుత్వ పాలకులు పదేళ్లు మోసం చేశారన్నారు. అప్పుల ఊబిలో నెట్టుకుంటూ%ా% సంక్షేమం మరచిపోయారని మండిపడ్డారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ప్రజల కోసం మేము వెనకడుగు వేయమన్నారు.

హ్యామ్ మోడల్ ద్వారా గ్రామాల నుండి మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. రాబోయే రోజుల్లో ప్రతి పల్లెను పక్కా రహదారులతో అనుసంధానించి, ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా అందించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం. నల్లగొండ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం,ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా సంకల్పబద్ధంగా పనిచేస్తున్నామన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో దొడ్డు బియ్యం కోళ్ల ఫాంలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవి: మంత్రి ఉత్తమ్**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం (జులై 14) సూర్యాపేట జిల్లా తుంగతుర్తి తిరుమల గిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు.

కాళేశ్వరం కట్టింది.. కూలింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు.



# కవిత అవమాన భారం.. బీఆర్ఎస్ మౌనరాగం..?

(మొదటి పేజీ తరువాయి)
వ్యాఖ్యలతో కిందకు లాగుతున్నారు. మహిళల ఆత్మ గౌరవం దెబ్బతినేలా ఇటువంటి రాజకీయ విమర్శలు చేస్తూ తమను తాము తగ్గించుకుంటూ తమ పార్టీ స్థాయిని కూడా పాతాళానికి పడేస్తున్నారు ఈ ప్రబుద్ధులు.

ఇటువంటి రాజకీయాలకు పుట్టినిల్లు ఏపీ లోని వైసీపీ పార్టీ అని చెప్పడంలో ఎవ్వరికి ఎటువంటి సందేహం అవసరం లేదు. నాడు నారా భువనేశ్వరి నుంచి నేడు ప్రశాంతి రెడ్డి వరకు, పవన్ సతీమణి నుంచి వైస్ షర్మిల వరకు.. వీరంతా వైసీపీ నాయకుల నీచ రాజకీయానికి బాధితులుగా మారి అవమాన భారాన్ని మోసినవారే. ఇక ఇప్పుడు ఈ జాడ్యం తెలంగాణ రాజకీయాలను తాకింది. కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడిన వరంగల్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసారు.

మహిళలను గౌరవించే సంస్కృతి నుంచి తెలుగు రాజకీయాలు మహిళలను కించపరిచే స్థాయికి దిగజారుతున్నాయి అని చెప్పడానికి తీన్మార్ వ్యాఖ్యలు కూడా నిదర్శనంగా చెప్పవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42శాతం రిజ్వేషన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాన్ని కవిత తన విజయంగా, జాగృతి పోరాటంగా ప్రకటించుకున్నారు. ఈ ప్రకటనే తీన్మార్ అనుచిత వ్యాఖ్యలకు భీజం వేసింది. బీసీలకు కవితకు ఎం సంబంధం.? కవిత బీసీ రిజర్వేషన్ల కోసం తీహార్ జైల్ నుంచి పోరాటం చేసిందా.? అంటూ మొదలు పెట్టిన తీన్మార్ అద్దులు దాటి విమర్శలకు దిగారు. దానితో కవిత అనుచరులకు బీపీలొచ్చి తీన్మార్ ఆఫీస్ మీద దాడికి యత్నించారు.

అక్కడ తీన్మార్ సిబ్బంది కూడా కవిత అనుచరుల మీద గన్ తో దాడికి దిగారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో కవిత కు తీన్మార్ వ్యాఖ్యలతో అవమానం జరిగిన మాట వాస్తవం. అయితే ఒక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి అడ్డుపడుచుకు ఇంతటి అవమాన భారం ఎదురైనప్పటికి బిఆర్ఎస్ మౌన రంగంలోనే ఉండిపోయింది. తీన్మార్ మల్లన్న కవిత ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల పట్ల ప్రత్యర్థి పార్టీ నాయకులైన కాంగ్రెస్ వారు సైతం తీన్మార్ చర్యలను తప్పుబట్టారు. కానీ సొంత పార్టీ మహిళా నేత మీద ఇటువంటి దుస్సాహసానికి పాల్పడిన మల్లన్న మీద బిఆర్ఎస్ మాత్రం మౌనంగానే ఉండిపోవడం కాస్త ఆశ్చర్యానికి గురి చేసింది.

ఇటు పార్టీ నాయకులు కానీ బీఆర్ఎస్ సోషల్ మీడియా కానీ కవిత కు మద్దతు తెలపలేదు, తీన్మార్ వ్యాఖ్యలను ఖండించలేదు. అలాగే అటు తండ్రి కేసీఆర్ కానీ ఇటు అన్న కేటీఆర్ కానీ తమ ఇంటి ఆడబిడ్డ పై ఇటువంటి నీచ వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై ఎటువంటి ఎదురుదాడి చెయ్యలేదు. నాడు కవిత అరెస్టు పట్ల అవసరమైనంత మేర బీఆర్ఎస్ స్పందించలేదు అన్న ఆరోపణలు ఎదుర్కొంది. అలాగే నేడు కవిత పై మల్లన్న వ్యాఖ్యల నేపథ్యంలో అసలు బీఆర్ఎస్ నుంచి స్పందనే కరువయ్యింది. దీనితో బీఆర్ఎస్‌కు కవిత కు మధ్య రోజురోజుకి దూరం పెరుగుతుంది అనేది స్పష్టమవుతుంది.

దీనితో రాజకీయం రక్త సంబంధాలను కూడా రాజీ లేకుండా ముక్కలు చేయగలవు అని ఈ సంఘటనతో మరోమారు రుజువు చేసింది. బీఆర్ఎస్ నాయకత్వం పట్ల కవిత వినిపిస్తున్న వైతిరేఖ స్వరానికి గాను నేడు బీఆర్ఎస్ కవిత కు జరిగిన అవమానానికి గళం విప్పలేకపోయిందా.? గులాబీ బాసు కవితను పొమ్మలేనలేక పొగ పెడుతున్నారా.? అందుకే ఈ ఘటన పట్ల గులాబీ దండు గమ్మున ఉండిపోయిందా.? అన్న అనేక ప్రశ్నలు బీఆర్ఎస్ గుమ్మం ముందు జవాబు కోసం ఎదురు చూస్తున్నాయి.

## కంచం-మంచం అంటే ఏంటో నీ అయ్యని అడుగు: మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)
అప్పుడు.. ఇవీ తీన్మార్ మల్లన్న లేటెస్ట్ తిట్లు. మళ్లీ అదే భాష.. ఈసారి అంతకుమించి తిట్లు.. ఇంత గొడవ అవుతున్నా ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అసలేమాత్రం తగ్గట్లే. మరింత రెచ్చిపోయారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఎర్లీ మార్నింగ్ మరోసారి కవితపై తిట్ల దండకం అందుకున్నారు.ఆదివారం నాటి గొడవ, దాడితో పాటు కంచం, మంచం డైలాగ్‌పైనా మరింత చిచ్చు రాజేశారు. ఆ మాట తెలంగాణ వాడుకలో చాలా పాపులర్ అంటూ చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్ రాసిన ఓ సామెతల పుస్తకంలో ఇదే డైలాగ్ ఉందంటూ స్క్రీన్ మీద ఆ బుక్‌లోని పేజీలను చూపిస్తూ.. చదివి వినిపించారు. ఆ సందర్భంగా సిగ్గు, శరం, లజ్జ.. నీ అయ్యని చెప్పుతో కొట్టు.. హౌల పోరీ, ఏడ పన్నవ్ తల్లీ.. అంటూ మరింతగా తిట్ల డోస్ పెంచారు తీన్మార్ మల్లన్న. లేటెస్ట్ ఎపిసోడ్‌తో కవితతో గొడవ మరింత పీక్స్‌కు చేరినట్టే కనిపిస్తోంది.

**అదే భాష.. అవే తిట్లు..**

మల్లన్న అంటే మాస్ జాతర అని అందరికీ తెలిసిందే. అయితే, కవిత విషయంలో ఆయన వాడిన భాషను మాత్రం ఎవరూ సమర్థించట్లేదు. పీసీసీ చీఫ్ సైతం తప్పుబట్టారు. ఆఫీసుపై అటాక్, మల్లన్నపై దాడి, గన్‌మెన్ ఫైరింగ్, పరస్పరం కంప్లైంట్స్.. ఇలా ఆదివారం అంతా రచ్చ రచ్చ జరిగింది. కట్ చేస్తే.. మండే మార్నింగ్ ఫ్రెష్‌గా మరోసారి అదే భాష.. అవే తిట్లతో మళ్లీ కవితపై విరుచుకుపడ్డారు మల్లన్న. అసలు ఎక్కడికి



పోతోంది వివాదం?

**ఎందుకీ ఓవరాక్షన్?**

బీసీల క్రెడిబిలిటీ కోసం మల్లన్న ఆరాటం, కవిత పోరాటం ఇంత వరకూ వచ్చిందంటున్నారు. కులగణన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది రేవంత్ సర్కారు. మధ్యలో ఈ ఇద్దరు ఎమ్మెల్సీల లొల్లి ఏందంటూ తెలంగాణ సమాజం అవాక్కవుతోంది. ఆయనేమో యూట్యూబ్ మాటున మాటల మంట రాజేస్తున్నారు. ఆవిడేమో ధర్నాలు, దాడులతో బీసీల అగ్గి ఎగదోస్తున్నారు. ఉనికి కోసం కాకపోతే ఏందీ ఓవరాక్షన్ అంటూ అంతా చీదరించుకుంటున్నారు.

**ఎవరు రైట్? ఎవరు రాంగ్?**

కంచం మచం అని అనటం తెలంగాణలో కామనే అయినా.. ఆ పద ప్రయోగం ఓ మహిళ విషయంలో ఎవరూ వాడరు. రాండంగ్‌గా అలా అంటారంతే. కానీ, మల్లన్న సూటిగా కవితనే టార్గెట్ చేస్తూ ఆ భాష వాడటమే ఇప్పుడింతటి కాంట్రవర్సీకి కారణం. ఆ విషయంలో అంత రచ్చ అయ్యాక కూడా.. మల్లన్న మళ్లీ అలాంటి తిట్లే తిట్టడం ఆయనకే చెల్లింది. దాడులు, కాల్పుల వరకూ వెళ్లినా తగ్గేదేలే అంటూ డోస్ పెంచడంతో ఈ ఇష్యూ ముందుముందు ఎక్కడిదాకా వెళ్తుందో అనే టెన్షన్ నెలకొంది. టోటల్ ఎపిసోడ్‌లో ఎవరిది తప్పు, ఎవరు ఒప్పు అనేది పక్కనపెడితే.. మహిళ విషయంలో వాడిన భాషపైనే అభ్యంతరాలన్నీ.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టా అందుకొని డ్యాన్స్ చేసిన బామ్మ

(మొదటి పేజీ తరువాయి)
మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒక వృద్ధురాలు తనకు ఇందిరమ్మ ఇంటి పట్టా లభించిన ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైంది. ఆమె భట్టి విక్రమార్కకు శిరస్సు వంచి నమస్కరించడమే కాకుండా.. సభా వేదికపైనే సంతోషంతో డ్యాన్స్ చేసింది. వృద్ధురాలి ఈ అనూహ్య ఆనందం సభలో ఉన్న ఉపముఖ్యమంత్రి, ఇతర రాజకీయ ప్రముఖులు, అధికారులందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా నిలువ నీడ లేకుండా ఉండకూడదని, ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి వారం ఇంటి బిల్లులు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఇళ్ల నిర్మాణం ఒక పండుగలా జరుపుకోవాలని, ఎవరైనా తమ గృహప్రవేశానికి ఆహ్వానిస్తే తప్పకుండా వస్తానని సభాముఖంగా తెలియజేశారు. ప్రతి పేద కుటుంబానికి ఒక



ఇల్లు, ప్రతి మహిళకు ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. తన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పేదల కష్టాలను తాను స్వయంగా చూశానని, వారి ఇంటి కలను నెరవేర్చే ప్రభుత్వం తమదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకం పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా.. సొంత స్థలం ఉండి పక్కా ఇల్లు లేని వారికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ మొత్తం ఒకేసారి కాకుండా.. ఇంటి నిర్మాణ దశల ఆధారంగా విడతలుగా విడుదల చేస్తుంది. సాధారణంగా ఈ నిధుల పంపిణీ నాలుగు దశల్లో జరుగుతుంది. మొదటి దశలో భాగంగా.. ఇంటి బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. లక్ష ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు. రెండో దశలో భాగంగా.. గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత మరో రూ. 1.25 లక్షలు విడుదల చేస్తారు. మూడో దశలో భాగంగా.. స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.75 లక్షలు అందిస్తారు. నాల్గవ విడతలో భాగంగా.. ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తయి, గృహప్రవేశానికి సిద్ధమైన తర్వాత మిగిలిన రూ. లక్ష చెల్లిస్తారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
15.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3
vishalabharathi Telugu Daily

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. జూలై 14, 2025న విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరగనున్నాయి.
అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయ రంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటును అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

GENERAL NEWS



## ఎంపీ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చున్ను పాషా

**కూకట్‌పల్లి, విశాలభారతి:**
కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జన్మదినాన్ని పురస్కరించుకుని మూసాపేట చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మూసాపేట డివిజన్ 117 మాజీ ప్రెసిడెంట్ చున్ను పాషా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చున్ను పాషా మాట్లాడుతూ ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.



## డ్రైనేజ్ లైన్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం

**ఎల్బీనగర్, విశాలభారతి:**
డ్రైనేజ్ సమస్యను తీర్చేందుకు హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం ,అగ్రికల్చర్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీలలో డ్రైనేజ్ లైన్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కోరినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. నందనవనం లో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన అస్తవ్యస్తంగా ఉండడం గత కొంతకాలంగా మురుగు రోడ్డుపై పారడం అప్పటి అవసరాలకు అనుగుణంగా డ్రైనేజ్ లైన్లు వేశారని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా నిర్మించిన జేఎన్ ఆర్ ఎం గృహాలకు మరియు ఇతర కాలనీలకు సుమారు మూడు కిలోమీటర్ల మేర 300 డయతో డ్రైనేజ్ లైన్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు .అగ్రికల్చర్ కాలనీ, హస్తినాపురం సౌత్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీలో సుమారు రెండు కిలోమీటర్ల మేర పైప్లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెంటనే ఆ డ్రైనేజ్ లైన్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సమస్యలన్నిటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. రోడ్లు డ్రైనేజీలు త్రాగునీటి లైన్లు తో పాటు విద్యుత్ స్తంభాలు వీధిలైట్లను వేయించనున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హామీలకే పరిమితమైంది తప్ప ఏ పనులకు నిధులు మంజూరు కాలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి నేటి వరకు డివిజన్ కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా వర్షాలు వచ్చిన సమయంలో డివిజన్ లో అనేక కాలనీలు వర్షనీటితో అనేక ఇబ్బందులకు గురయ్యే వారని ఆ పరిస్థితి లేకుండా కోట్లాది రూపాయలు మంజూరు చేయించి ముమ్మరంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ పనులు పూర్తయితే వర్షాలు వచ్చినా కాలనీలో నివసించే వారంతా నిర్భయంగా ఉండే విధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**చౌటుప్పల్, విశాలభారతి:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు రూరల్ ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు రాష్ట్ర శాఖ అధ్యక్షులు అయిన సందర్భంగా తొలి పర్యటన లో భాగంగా నల్లగొండ జిల్లా కు వెల్తున్న సందర్భంగా చౌటుప్పల పట్టణంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ మరియు రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ రాష్ట్ర అధ్యక్షులకు వీర తిలకం దిద్ది గజ మాల ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణ యుగం తెస్తుంది అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. కావున తదుపరి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సివెల్ల మహేందర్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,ఉట్కూరి అశోక్ గౌడ్,దోనూరి వీరారెడ్డి,పాశం భాస్కర్, దూడల భిక్షం గౌడ్,రమణ గోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు,శాగ చంద్రశేఖర్ రెడ్డి,రామనగోని దీపిక, ముత్యాల భూపాల్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,రీక్కల సుధాకర్ రెడ్డి,దిండు భాస్కర్,కాయితీ రమేష్,మునగాల తిరుపతిరెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,పబ్బు వంశీ,ఉబ్బు బిక్షపతి,కాసుల వెంకటేశం,కడవేరు పాండు,కడారి ఐలయ్య, సంస్థాన్ నారాయణపురం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కళ్లెం

> ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండగ సందర్భంగా బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు గాను దేవాలయాలకు ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 223 దేవాలయాలకు గాను దాదాపు 6,83,400 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది. హయత్ నగర్ డివిజన్ లోని వివిధ దేవాలయాలకు కొంతమేర నిధులను మంజూరు చెయగా,దానిలో భాగంగా ఈ రోజు కర్మాంఘాట్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం నందు హయత్ నగర్ డివిజన్ దేవాలయాలకు సంబంధించిన వారికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేటర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా నగర ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ బోనాల పండుగను అంగరంగ వైభవంగా సంతోషంగా నిర్వహించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,ఎల్. బి. నగర్ నియోజకవర్గ పరిది లోని వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీను, దేవదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతి మోజులో పడి భర్త వేధింపులు.. ఉరివేసుకొని భార్య ఆత్మహత్య






**హనుమకొండ, విశాలభారతి::**
హనుమకొండ జిల్లాలో ఘటన.. ఇన్‌స్టాలో రీల్స్ చేసే యువతితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంపై భర్తను నిలదీస్తే.. తీవ్ర మానసిక, శారీరక వేధింపులకు గురిచేయడం, విడాకులిచ్చేసి.. ఆమెనే పెళ్లి చేసుకుంటానని నిర్లక్ష్యంగా మాట్లాడటంతో ఆ భార్య తీవ్ర ఆవేదనకు గురైంది. చివరికి రీల్స్ చేసే ఆ యువతి కూడా ఫోన్ చేసి బెదిరింపులకు గురిచేయడంతో దిక్కుతోచని స్థితిలో ఆ భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో ఈ ఘటన జరిగింది. భార్యాభర్తలిద్దరూ వైద్యులే! సీఐ చేరాలు కథనం ప్రకారం.. ములుగు జిల్లా కమలాపూర్‌కు చెందిన హృద్రోగ నిపుణుడు అల్లాడి సృజన్ రెడ్డికి 2017లో హసన్‌పర్తికి చెందిన దంత వైద్యురాలైన ప్రత్యూష (35) తో వివాహం జరిగింది. సృజన్–ప్రత్యూష దంపతులకు జానూష (7), జెస్వికాస్ (7నెలలు) సంతానం. హసన్‌పర్తి కాకతీయ వింటేజ్ వెంచర్‌లో ఈ కుటుంబం నివాసం ఉంటోంది. ప్రత్యూష ఎన్ఎసఆర్ ఆస్పత్రిలో దంత వైద్యురాలిగా.. సృజన్‌రెడ్డి ఎంజీఎం ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. తొమ్మిది నెలల క్రితం సృజన్‌కు ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెంజర్ అయిన యువతి (25)తో పరిచయం ఏర్పడింది. ఆమెకు ఇన్‌స్టాలో 2.33 లక్షల ఫాలోవర్లు ఉన్నారు.
డిజిటల్ ప్రమోషన్‌లో భాగంగా ఆమె సృజన్‌రెడ్డితో ఇంటర్వ్యూ చేసి, ఆ వీడియోను తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. ఇద్దరి మధ్య ఈ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇది ప్రత్యూషకు తెలియడంతో ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. ప్రత్యూష.. తన అత్తామామలైన మధుసూదన్, పుణ్యవతి దృష్టికి తీసుకెళ్లారు. అయితే వారు సృజన్‌ను మందలించకపోగా ప్రత్యూషనే వేధించడం ప్రారంభించారు. అటు.. ఆ యువతి కూడా ఫోన్ చేసి ప్రత్యూషను బెదిరింపులకు గురిచేసింది. శుక్రవారం సృజన్ తల్లిదండ్రులు.. చిన్నారులు జానూష, జెస్వికాసలను వెంటబెట్టుకొని భద్రాచలంలో ఉంటున్న పెద్ద కుమారుడి ఇంటికి వెళ్లారు. రెండ్రోజులుగా ఇంట్లో ఒంటరిగా ఉం టున్న సృజన.. ఆదివారం సాయం త్రం గదిలోకి వెళ్లి తలుపులు బిగించుకుని ఉరేసుకుంది. ఇరుగుపొరుగుతో కలిసి సృజన్ ఆమెను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లి తంజావూర్ పద్మావతి ఫిర్యాదు మేరకు సృజన్‌రెడ్డి, అత్తామామలు మధుసూదన్, పుణ్యవతి, ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెంజర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. సృజన్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. కాగా, హసన్‌పర్తిలో సృజన్ ను విమర్శిస్తూ పోస్టర్‌లు వెలిశాయి. భార్యను చంపిన అల్లాడి సృజన్‌ను వెంటనే శిక్షించాల అని పోస్టర్లలో ఉంది. సృజన్ చిత్రపటంతో కూడిన ఫ్లెక్సీకి చెప్పులదండ వేశారు.

# సీఎంకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన చిలుక మధుసూదన్ రెడ్డి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం లో ఉన్నటువంటి రామోజీ ఫిలిం సిటీ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం రోజు మధ్యాహ్నం రామోజీ ఫిలిం సిటీకి విచ్చేసిన సందర్భంగా స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
15.07.2025
హైదరాబాద్

epaper.vishalabharati.com
www.vishalabharati.com






# హాస్టల్లో తక్షణమే ఎమర్జెన్సీ వాహనాన్ని ఏర్పాటు చేయాలి

## బోజ్జి బాలయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి

**చౌటుప్పల్, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల హాస్టల్లో 5 తరగతి చదువుతున్న అమ్మాయి గద్వాల్ జిల్లా,విఠలపురం గ్రామానికి చెందిన సంధ్య అనే అమ్మాయి స్కూల్ నాలుగు అంతస్తుల భవనం నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ ఉన్నటువంటి సిబ్బంది నిర్లక్ష్యమా మరి తెలియదు,దీన్ని తక్షణమే ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపించాలి.ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలి.చనిపోయినా విద్యార్థికి న్యాయం జరిగేటట్లు చూడాలని డిమాండ్ చేస్తున్నాం,హాస్టల్లో కనీస వసతులు లేకుండా అట్లాగే చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అందులో ఉన్న విద్యార్థులు ఆడుకునే సమయంలో పాములు కూడా దాడి చేసే అవకాశం ఉన్నది.కావునా వెంటనే గోడను నిర్మించాలని అదేవిధంగా ఒక ఎమర్జెన్సీ ఒక వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచాలని సుమారుగా 800 చిల్లర విద్యార్థులు చదువుకుంటున్నటువంటి హాస్టల్లో ఒక ఎమర్జెన్సీ వాహనం లేకపోవడం దురదృష్టం,తక్షణమే ప్రభుత్వం స్పందించి హాస్టల్ కు సంబంధించిన కాంపౌండ్ వాల్ అలాగే ఒక ఎమర్జెన్సీ వాహనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సంధర్భంగా ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు.




# క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

> చేవెళ్ల, మల్కాజ్గిరి ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈటల రాజేందర్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
యువత క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చేవెళ్ల, మల్కాజ్గిరి ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈటల రాజేందర్ తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తొండుపల్లిలోని క్రికెట్ గ్రౌండ్ లో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 'ఖేలేగా యువ జీతేగా భారత్..' క్రికెట్ టోర్నమెంట్ లీగ్ ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ లీగ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బిజెపి శేర్లింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మారబోయిన రవి యాదవ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, అంద బాబయ్య, బిజెపి చేవెళ్ళ పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ,క్యామ శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, గౌతమ్, రోహిత్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

> జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గెలుపుకై అందరం కృషిచెయ్యాలని పల్లా సుందర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ రాంసింగ్ నాయక్,మాధాపురం ఎంపిటిసి పరిధి ఇంచార్జ్ జోగు సోమనర్సయ్య,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,మాజీ ఎంపీపీ కొల్లూరు సోమన్న,జిల్లా యువజన నాయకుడు వంగ అర్జున్,కూతటి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. మాధాపురం ఎంపీటీసీ పరిధి గ్రామాల ఇంచార్జీలు, మాధాపురం గ్రామ ఇంచార్జ్ ఆనంతోజు కృష్ణ మూర్తి,దేవినిగుట్ట తండా ఇంచార్జ్ సుడిగేలా హనుమంత్,లకావత్ తూర్పుతండా ఇంచార్జ్ దారావత్ రాంసింగ్ నాయక్,దుబ్బా తండా ఇంచార్జ్ గండిపెల్లి యాకయ్య,జనగామ జిల్లా పాలకుర్తి మండలం,మాధాపురం గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన పల్లా సుందర్ రాం రెడ్డి మాటల్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజలలో చర్చించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇస్తలేదు,కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు ఇస్తాలేదు..?కాంగ్రెస్ ఇస్తానన్న 3000 నిరుద్యోగుల బృతి ఎందుకు ఇస్తలేదు.?ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇస్తలేదు,కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఎందుకు ఇస్తలేరు,దళిత బంధు 10 లక్షలు కాదు.

12 లక్షలు ఇస్తాం అన్న సన్నాసులు ఎందుకు ఇస్తలేరు..?రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరగాలని,కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇయ్యలేదు..?ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదు..?జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్



ఇవ్వవడంలేదు,డిఎ లు పీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసం చేసింద్రు, ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇయ్యలేదు నియోజకవర్గంలో తన ఎంఎల్ఏ జీతం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎక్కడ తన జీతం ఖర్చు చేశారో చెప్పాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాధాపురం మాజీ అధ్యక్షుడు చిలుకని రాజు,శ్రీమంతోజు సోమన్న,ప్రధాన కార్యదర్శి చిలుకని శ్రీను,మాజీ అధ్యక్షుడు చిలుకని నాగరాజు,మాజీ అధ్యక్షుడు పంజలా రాములు,మాజీ అధ్యక్షుడు మారుసని కుమార్,సీనియర్ నాయకులు పేరువు కిష్టయ్య,జానజీ రాములు,మాచర్ల కిష్టయ్య,వార్డ్ మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరుడికి జలాభిషేకం

**ఉమామహేశ్వర ఆలయంలో గ్రామ అభివృద్ధి**

**ఆర్మూర్, విశాభారతి:**
నందిపేట్ మండలంలో ని ఉమ్మేడ గ్రామంలోని గోదావరి నది పరిప వాక ఒడ్డు పక్కన గల ఉమామహేశ్వర ఆలయంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శివునికి ప్రీతికరమైన రోజు సోమవారం నాడు జలాభిషేకం చేశారు. గర్భగుడిలో ఉన్న లింగాన్ని గంగాజలంతో లింగం మునిగే వరకు గంగా జలం పోశారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గంగ నీళ్ళు పోయడం సాంప్రదాయంగా జరుగుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా శివుడి అనుగ్రహం ఉంటుందని గ్రామ ప్రజల విశ్వాసం. శ్రీ కాలభైరవ, పంచముఖి హనుమాన్, ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసే భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం జులై 11 సాయంత్రం సమయంలో లక్ష్మారెడ్డి పాలెం,హనుమాన్ టెంపుల్ దగ్గరలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి 50 నుండి 55 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి స్పృహ తప్పి పడిపోయి ఉండగా స్థానికులు 108 అంబులెన్స్ కు,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తెలిపిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ సహాయంతో అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తిని ఉస్మానియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. ఉస్మానియా హాస్పిటల్ నందు చికిత్స పొందు జూలై 12 రోజున ఉదయం 10:30 కు చనిపోవడం జరిగిందని ఉస్మానియా హాస్పిటల్ వైద్య సిబ్బంది తెలియజేయడం జరిగింది, చనిపోయిన వ్యక్తి ఒంటిమీద ఎరుపు రంగు చొక్కా,బ్లూ జీన్స్ పాయింటు ధరించి ఉన్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు, చనిపోయిన వ్యక్తి వివరాలు తెలిసిన ఎవరైనా వ్యక్తులు ఉంటే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని అన్నారు.

# బైకుపై రొమాన్స్ చేసిన జంట

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓ యువ జంట నడుస్తున్న ఓ స్పెండర్ బైక్ పై రొమాన్స్ చేశారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తా సమీపంలో ఇది వెలుగు చూసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు.. అదివారం రాత్రి ఓ జంట అగ్రికల్చర్ యూనివర్సిటీ వైపు నుంచి ఆరంఘర్ చౌరస్తా వైపు బైక్ పై వస్తున్నారు. బైక్ పై వీరిద్దరూ రొమాన్స్ చేసుకున్నారు. వెనుక వైపు నుంచి వస్తున్న ఓ వ్యక్తి దానిని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ గా మారింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజును వివరణ కోరగా.. నిన్న రాత్రి జరిగి ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. చర్యలు తీసుకునేందుకు లీగల్ గా ముందుకు వెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.